తెలుగు కళాసమితి, న్యూజెర్సీ
రాజాలక్ష్మి ఫౌండేషన్‌వారి కథల పోటీలో
బహుమతి పొందిన కథ

# మనుషులూ–మనసులూ

వాణి హిరణ్మయిదేవి

"వదినా! చింతచిగురు, పచ్చిరొయ్యలు వండాను. అన్నయ్యగారికిష్టంకదా–వేసిపెట్టు" అంటూ కూరవున్న గిన్నె అందించింది జానకి.

"భలే గుర్తుంచుకొంటావ్ వదినా–మా ఇష్టాయిష్టాలని–రోజూ ఇలా ఏదో ఒకటి ఇస్తూనే వుంటావ్" అంటూ నవ్వుతూ దాన్నందుకొంది వాణి.

"అన్నట్టు రేపు ఆదివారం అందరం కలిసి గండిపేటకు వెడదామనుకొన్నాంగా నేను పులిహోర, జంతికలు పట్టుకొస్తాను. నువ్వేదయినా స్వీట్‌చేసి పట్టుకురా" ప్రోగ్రాంని కన్‌ఫరమ్ చేసేస్తూ అంది జానకి.

ఆ లోగిలిలో నాలుగు కాపురాలు. అంతా కలసిమెలసి వసుధైక కుటుంబానికి ప్రతీకల్లా వుంటారు. తమ వాటాలోనివారికేకష్టం వచ్చినా, అది తమ స్వంత కష్టంలా ఫీలవుతూ చేతనయినంత, కొండొకచో శక్తికి మించి గూడా సహాయ పడుతుంటారు. ఏ ఇంట్లో ఫంక్షనయినా అందరూ ఒక్కచోట చేరి తలో పనీ అందుకొంటారు–బైట నుండి పనివాళ్ళుగాని, వంటవాళ్ళు గాని వచ్చే అవసరం లేకుండా.

అంత పెద్ద వాకిలి వున్న ఇల్లు ఆ వీధిలో మరోటి లేదు. పేడని కొనుక్కొచ్చి మరీ పచ్చగా కళ్ళాపి జల్లి పోటీల మీద ముగ్గులతో అందంగా తీర్చిదిద్దుతూ వుంటారు వంతుల వారిగానైనా.

తెలీనివాళ్ళు గబుక్కున చూస్తే – అదో పెద్ద ఉమ్మడి కుటుంబం అనుకుంటారే తప్ప, నాలుగిళ్ళవారు అద్దెకున్నట్లుగా అనుకోనే అనుకోరు. అలాగే హైద్రాబాద్ ఇళ్ళలో అరుదుగా కన్పించే 'బావి' వుండటం మరో విశేషం. ఆ బావిగట్టు ఆడవాళ్ళ కాలక్షేపపు రచ్చబండయితే – పిల్లలకు చిన్నపాటి ప్లేగ్రౌండ్ – పనులన్నీ అయ్యాక అక్కడ చేరిన వారిని బట్టి – ఆ గట్టు అలా 'రూపాంతరం' చెందుతూంటుంది.

బావి గట్టుమీద బట్టలుతుకుతోంది కమల.

"ఏంటమ్మాయ్ రాత్రి మీ ఆయన ఆలస్యంగా వచ్చిందేగాక ఏదో గొడవ పెట్టుకొని అరుస్తున్నాడు" బియ్యం ఏరుతూ ప్రశ్నించింది అరుంధతమ్మ.

"ఏం చెప్పమంటార్లెండి. రెండ్రోజులు బావుంటే చాలు–మూడోరోజున ఏదో ఒక ముదవష్టపు గొడవ పెట్టుకోడం ఆయనకి మామూలేగా" విరక్తంగా అంది కమల విస్పృహగా.

"అదేంటి కమలా. మీ ఆయనకి మా అత్తగారు కాస్త నచ్చజెపుతారుగా– విషయమేంటో తెలిస్తే" అంది జానకి, తన నాలుగో కొడుక్కి స్నానం చేయిస్తూ. ఆడపిల్ల కావాలన్న కోరికతో నలుగురు మగపిల్లల్ని – కని వాళ్ళతో వేగలేక – వలిగి పోతూంటుంది. అక్కడికి నాలుగో వాటాలో కాపురం వుండే శ్యామల తనకి పిల్లలు లేక, వాళ్ళ పిల్లల పనుల్లో జానకికి సహాయపడుతూంటుంది గూడా. జానకికి భిన్నంగా వాణికైదుగురు ఆడపిల్లలు– మగపిల్లవాడు లేకుంటే 'వంశం' నిలబడదని వాళ్ళత్తామామలు, కోడలి చేత ఇంకా పిల్లల్ని కననిస్తున్నారు. ఆ ఆడపిల్లలందరికి కూడా శ్యామలే జడలు వేస్తూంటుంది.

"ఏమ్మాట్లాడవేం కమలా, ఏ తల్లిలాంటిదాన్ని చెప్పు" అంటూ అరుంధతమ్మ రెట్టించేసరికి నోరువిప్పింది కమల.

"మా అమ్మా నాన్నా తక్కువ కట్నం ఇచ్చారుట అందుకు"

"ఏం పెళ్ళయిన ఏడేళ్లకు ఇవ్వడం ఆ విషయం స్ఫురణకొచ్చిందటనా" అంది వాణి.

ఆమెకైదుగురు ఆడపిల్లలయినందుకేమో 'వరకట్నం' మాట వినబడితే చాలు రెచ్చిపోయి – కట్నం తీసుకొన్నవాళ్ళందర్నీ తిట్టిపోస్తుంది.

"వాళ్ళ కొలీగ్ ఎవరో ఈ మధ్యే పెళ్ళి చేసుకొన్నాట్ట. వచ్చిన కట్నాన్ని

ఆదివారం వస్తే చాలు సరదాగా పిక్నిక్‌లకు వెళ్ళేవాళ్ళు తమ ఇళ్ళలో బందీల్లా వుంటున్నారు. రెక్కలు విరిగిన పక్షుల్లా పిల్లలు బిక్కుమని వుంటున్నారు. అలా వుండవలసి రావడం వారికెంతో దుర్భరంగా వుంది.


* * *

వసుధైక కుటుంబంలాంటి ఆ ఇల్లు ఇప్పటి భారతదేశంలా కలహాలకు నిలయమయింది. కేవలం వీళ్ళవల్లనేమంటే హైదరాబాదీయులు తప్ప ఎవరూ నమ్మలేరసలు.

■ "రాజు హాస్పిటల్లో వున్నాడు తెలుసా?" అన్నాడు రవి.

"అదేమిటి నిన్ననేగా నేను రాజుని ఒక అందమైన అమ్మాయితో కలిసుండగా హోటల్లో చూశాను. అంతలో ఏమైంది?" అన్నాడురాము.

"నువ్వు చూసినట్టే వాళ్ళావిడ కూడా చూసిందట" చెప్పాడు రవి.



■ "ఆఫీసుకి లేటుగా ఎందుకొచ్చావ్" నిలదీశాడు ఆఫీసరు.

"సారీ సర్! ఎవరో ఒకబ్బాయి నా వెంటపడ్డాడు" చెప్పింది రోజీ.

"అయితే ఏం? నువ్వు స్పీడుగా నడిచి రావచ్చుగా?"

"ఎలా సార్? ఆ అబ్బాయి నెమ్మదిగా నడుస్తున్నాడు" చెప్పింది రోజీ. – గొల్లపూడి శైలజ




బ్యాంక్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్‌చేసి వచ్చే వడ్డీతో ఇంటి ఖర్చు వెళ్ళదీయటం, తన జీతాన్ని సరదా ఖర్చులకి వాడటం చేస్తున్నాట్ట. 'ఇంటికి మీరిచ్చే డబ్బు సరిపోవడంలేదు' అన్నందుకు అలా ఎన్నో చెబుతూ విరుచుకుపడ్డారు" అంది కమల.

"పెళ్ళాన్ని పోషించే శక్తి లేక, ముసలాళ్ళన్న కనికరం లేకుండా అత్తామామల్ని పీడించుకు తినే పరాన్న జీవుల కోవలోకి వెళ్ళి పోతున్నాడన్నమాట" అంది వాణి.

"తనేం పెద్ద జమిందార్ కాదు. పేద్ద ఆఫీసర్ అంత కన్నా కాదుగా. ఐనా మీవాళ్ళు ఆరోజుల్లో మీవారికి ఐదు వేల కట్నం ఇవ్వటమే గొప్ప విషయం. నువ్ మాత్రం ఇంట్లో ఖాళీగా వుంటున్నావా? కుట్టుమిషన్ ద్వారా 'వేణ్ణీళ్ళకి చన్నీళ్ళలా' తోడ్పడుతూనే వున్నావ్‌గా. రానీ కడిగిపారేస్తాను. మీ అమ్మానాన్న దగ్గర్లో లేరని జులుం చెలాయిస్తున్నాడ్లా వుంది" అంది కోపంగా అరుంధతమ్మ.

ఆమె మాటలు కఠినంగానీ మనసు వెన్న. కార్యదక్షురాలు. ఎవరితో తగ్గట్టు వాళ్ళతో మాట్లాడి పనులవి చక్కబెడుతుందని అంతా ఆమెని "సంసారాల మెకానిక్" అని ముద్దుగా పిలుచుకొంటుంటారు. అలాగే బోలెడన్ని చిట్కాలు చెప్పి – ఆ వాటాల్లోవారికి డాక్టర్ బిల్లెక్కువ కాకుండా చిట్కా వైద్యాలు చేస్తుంది. "చిటకా వైద్యురాలని" కూడా పిలుచుకొంటారు.

మొత్తానికేం చెప్పిందో – ఎలా చెప్పిందోగాని కమల భర్త రామం తన మాటలకి కమలకి క్షమాపణ చెప్పకోవటమే గాక పిచ్చి పిచ్చి గొడవలు పెట్టుకోవటం తగ్గించాడు.

"ఆజన్మాంతం మీకు ఋణపడి వుంటారు పిన్నిగారు" అంటూ కమల కృతజ్ఞతలు చెప్పకొంది కూడా.

* * *

"వాణీ! మా తమ్ముడికి సర్దడా నికి డబ్బు కావాలి. పదివేలు డిపా జిట్ కడితే జాబ్ ఖాయం. నేనీ సాయం చేయటంలో కొంత నా స్వార్థం వుంది. వాడు నా కూతుర్ని పెళ్ళిచేసుకొంటా డని" అంటూ వివరించింది జానకి.

"నువ్వేం దిగులుపెట్టుకోకు. మీ అన్నయ్యగారినడిగి ఏర్పాటుచేస్తాను. అంతగా పూర్తి డబ్బు సమ కూరక

పోయినా నా చంద్రహారం తాకట్టుపెట్టయినా సరే వసమ్మోలా మాస్తాను. సరా" అంది అభి మానంగా. అనవమే గాదు. భర్తకి నచ్చజెప్పి ఆ పాయం చేసింది గూడా.

* * *

రోజులు చకచకా దొర్లిపోతు న్నాయ్. మాస్తూండగానే వేసవికాలం వచ్చింది. నల్లాల్లో (కుళాయిల్లో) నీళ్ళు రావటం తగ్గిపోయింది. రోజు విడిచి రోజు, అదీ ఓ గంటా గంటన్నర వదలడంతో, భాగ్యనగర వాసులంతా "అభాగ్యులుగా" మారి పోయారు. అసలే వేసవికాలం కావ డంతో మామూలుగాకన్నా నీళ్ళ వాడకం ఎక్కువగా వుంటుంది. అలాంటిది సరిగ్గా ఆ టైంలో ఈ నీళ్ళ కరువు చుట్టుప్రక్కలంతా, వాటర్ ప్రెషర్ పెరగడాన్కి మోటార్ మిషన్లు వాడటంతో నీళ్ళ బావిలోని నీళ్ళెండిపోయి, పూర్తిగా నల్లా నీళ్ళు లేదా బోరింగ్ పంపుల నీళ్ళమీద ఆధారపడవలసి వచ్చింది. దాంతో నీళ్ళ దగ్గర దెబ్బలాటలు రావటం 'చిరుజల్లులా' మొదలై–పదిరోజులు దాటేటప్పటికి 'భారీ వర్షాలుగా' రూపాంతరం చెందాయి.

మొదట్లో నిద్ర మానుకొని పడి గాపులుగాచి, ఎవరు ముందుగా లేచారో వాళ్ళు నీళ్ళు పట్టుకోవటం మొదలుపెట్టారు. దాంతో తర్వాత లేచినవాళ్ళకి నీళ్ళు అందటం తక్కు వయింది– ఏమన్నా అంటే "మేం లేచి వంతువేశాం" అనటం మొద లెట్టారు.

"తాము జనాభా అధికం గనుక ఎనిమిది బిందెల నీళ్ళు పట్టుకోవా లని– మిగిలినవాళ్ళు ఐదుబిందెల చొప్పన పట్టుకోవాలని పరిష్కార మార్గం చూపించింది అరుంధతమ్మ.

"అద్దె సమానంగా కట్టినపుడు– నీళ్ళా సమంగా పట్టుకోవాలని వాదించింది" వాణి. వాళ్ళకీ బాగా అవసరం మరి. దాంతో ప్రతిఒక్క ఇంటివాళ్ళు ఐదు బిందెల నీళ్ళు పట్టుకోవాలన్న నిర్ణయానికొచ్చారు.

అది ఎన్నాళ్ళో సాగలేదు.

"మీ కోడలు పెద్ద బిందెతో పడుతోంది. మాదేమో చిన్నబిం దెనామె. అంటె ఎంత లేదన్నా మీరు మాకన్నా నాల్గు బిందెలె క్కువ పడుతున్నట్లేగా" అంది కమల కయ్యానికి కాలుదువ్వుతూ– 'ఆజ న్మాంతం ఋణపడి వుంటానన్నది' మరిచిపోయి.

అలాగే అరుంధతమ్మ కూడా నీతిగా, నిక్కచ్చిగా ఐదే పట్టాలన్నది మరిచి కోడలు జానకి ఒకట్రెండు బిందెలెక్కువ పట్టినా చూసీ–చూడ నట్లుండటం అలవాటు చేసుకొంది.

"మీరలా లెక్కా–పత్రం లేకుండా– అంత పెద్దబిందెతో పడితే ఎలా" అంది వాణి.

"మీరూ ఓ పెద్ద బిందె తెచ్చుకోండి – మా మీద పడి ఏడుస్తారేం" కయ్యమంది జానకి.

"మేమన్నీ బోరింగ్‌నుండే తెచ్చు కుంటున్నాం అక్కడికీను. వయసొ చ్చిన ఆడపిల్లలని గూడా చూడ కుండా, వాళ్ళని నీళ్ళకు తరుము తున్నా – అక్కడికీ ఆయన గూడా రాత్రుళ్ళు నీళ్ళు మోసుకొస్తున్నారు" అంది జానకి.

"ఎవరికోసం తెస్తున్నారు – తెచ్చి మా ఇంట్లో పోస్తున్నారా? ఐనా మావారలాంటి 'ఆడంగి' పనులు చేయరు" అంటూ మూతి తిప్పతూ వెళ్ళింది వాణి.

మగవుటుక పుట్టాక 'ఆడ' పనులు చేయకూడదని–పిల్లల్ని అలాగే పెంచి – ఇప్పుడు ఇబ్బంది పడుతూ, ఆ దుగ్ధనిలా వెళ్ళగక్కు తోంది. తర్వాత ఎప్పట్లా ఒకరి మీద ఒకరు ఓ గంటపాటు – నోరునొప్పెట్టేలా వాగ్బాణాలు విసురు కొన్నారు.

ఇప్పుడు – రాత్రుళ్ళు ఇల్లు చేరే మగాళ్ళకి, ఇల్లు చేరగానే తమ ఇల్లాళ్ళు ఏ గొడవ విన్పిస్తారోనన్న భయం మొదలైంది. వాళ్ళు దెబ్బ లాడుకొన్నదేగాక, భర్తల్ని – పిల్లల్ని గూడా మాట్లాడకుండా కట్టడి చేస్తున్నారాడవాళ్ళు.


పిల్లివంకన – ఎలుక వంకనా దెప్పకోడం మామూలైపోయింది. ముందైతే తళతళలాడ్తూ – పిల్లల ఆటపాటల్తో కన్పించే వరండా, వాళ్ళ మనసుల్లాగే మకిలిపట్టి వుంటోంది. సరిగ్గా కళ్ళాపి జల్లక దుమ్ముకొట్టు కొని వుంటోంది వాకిలి – పాడు పెట్టిన ఇంటి ప్రాంగణంలా.

ఆదివారం వస్తే చాలు సరదాగా పిక్నిక్‌లకు వెళ్ళేవాళ్ళు తమ ఇళ్ళలో బందీల్లా వుంటున్నారు. రెక్కలు విరి గిన పక్షుల్లా పిల్లలు బిక్కుమని వుంటున్నారు. అలా వుండవలసి రావటం వారికెంతో దుర్భరంగా వుంది మరి.


వసుధైక కుటుంబం లాంటి ఆ ఇల్లు ఇప్పటి భారతదేశంలా 'కల హాలకు నిలయమయింది' కేవలం నీళ్ళవల్లనే అంటే హైద్రాబాదీయులు తప్ప ఎవరూ నమ్మలేరసలు.

మొత్తానికి అరుంధతమ్మ మాటల చాకచక్యంవల్లనైతేనేం, వర్షాకాలం వచ్చి మళ్ళీ నీళ్ళు పుష్కలంగా రావడంతోనైతేనేం కొద్దిగా ప్రశాంత వాతావరణం ఏర్పడింది. మళ్ళీ ఒకరి తల్లో ఒకరు నాలుకలా మెసిలినా, డబ్బు ఇచ్చిపుచ్చుకోడాలు మామూలుగా మొదలయినా – వేస విలో మాత్రం ఒక్క బిందెనీళ్ళు సర్దుకోటంలో మాత్రం విఫలులవు తున్నారు.

వేసవిలో అభిమానం మరిచి మోడుల్లా మారిన వాళ్ళ మనసులు బాగా వర్షాలొస్తేనే చిగురించేదీ – యథాప్రకారం మసలుకొనేదీనూ.




"May I go ahead of you, sir? This stuff contains no preservatives."






కాలనీ

ఓ పేరొందిన జ్యోతిష్కుడు మా వూరి చ్చాడు. జనం తండోపతండాలుగా ఆయన ద రకు రావటం చూసి కడుపు మండిపోయిన నాస్తికుడు అక్కడకువచ్చి జ్యోతిష్కునితో "నీ నా గురించి ఏం చెప్పినా అబద్ధం అ నిరూపిస్తాను వెయ్యి రూపాయిలు పందెం అన్నాడు ఛాలెంజిగా.

బదులుగా ఆయన మందహాసం చేసి "ఇప్పుడ జరుగబోయే పందెంలో నేను ఓడిపోతాను. నీ గెలుస్తావు. నీకు నేను వెయ్యి రూపాయిలు ఇస్తాను" అన్నాడు.

వెంటనే నాస్తికుడు హూంకరించి వెయి రూపాయిలూ ఇచ్చి వెళ్ళిపోయాడు రోషంగా.

– వై. శ్రీనివాసరా